క్లుప్తంగా

రెడ్డెమ్మతల్లి మండప నిర్మాణానికి భూమిపూజ



శ్రీరెడ్డెమ్మతల్లి ఆలయంలో నూతన నిర్మాణాలకు భూమి పూజ నిర్వహించిన అధికారులు

గుర్రంకొండ : మండలంలోని చెర్లోపల్లెలో వెలసిన రెడ్డెమ్మతల్లి ఆలయంలో రూ.1.25 కోట్లతో నూతనంగా నిర్మించనున్న ఆలయప్రాకారం, మండప నిర్మాణాలకు ఆలయకమిటి చైర్మెన్ నరసింహారెడ్డి, ఈవోమంజుల ఆధ్వర్యంలో గురువారం భూమి పూజ నిర్వహించారు. సీజీఎఫ్ నిధుల కింద అమ్మవారి ఆలయంలో వివిధ నిర్మాణాల కోసం ప్రభుత్వం రూ. 1.25 కోట్లు మంజూరు చేసింది. ఈనేపథ్యంలో గురువారం స్థానిక ఆలయంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం ఎప్పటికీ కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయపాలకమండలి సభ్యులు వెంకటేష్, సిబ్బంది పాల్గొన్నారు.

వైద్యరంగానికి అధిక ప్రాధాన్యం



ఇంటిపట్టాలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ మనూజారెడ్డి

మదనపల్లె సిటీ : రాష్ట ప్రభుత్వం వైద్యరంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని మున్సిపల్ చైర్మన్ మనూజరెడ్డి అన్నారు. స్థానిక 1వ వార్డులోని అమ్మచెరువుమిట్టవద్ద ఆరోగ్యశ్రీ కార్డులు, ఇంటిపట్టాల పంపిణీ కార్యక్రమం గురువారం జరిగింది.కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ అందరి ఉచిత వైద్య అందించాలన్న ఉద్దేశంతోనే ఆరోగ్యశ్రీ అమలు చేస్తున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీలో అర్హులందరికీ కార్డులు అందజేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఉదయకుమార్, కౌన్సిలర్ శ్రీనివాసులు, ముబీనా, నాయకులు ఇర్ఫాన్‌ఖాన్,రహీం, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



ఎన్నికలకు సిద్ధం అంటున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు

కలికిరి: ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించిందని జేసీఎస్ జిల్లా కన్వీనర్ రావుల నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. కలికిరి సమీపంలోని అజయ్ ఫంక్షన్ హాల్‌లో సచివాలయల కన్వీనర్లు, గృహ సారథులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ బూత్ కన్వీనర్‌లు, వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రమేష్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఎస్టీడి.హరి, రెడ్డెప్ప, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆదరించండి

పీలేరురూరల్: రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి వైఎస్సార్‌సీపీని ఆదరించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు టి.ఉదయ్‌కుమార్, ఆనంద్ అన్నారు. గురువారం పీలేరు పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటున్న ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిలను గెలిపించి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు షాకీర్, మునీర్ తదితరులు పాల్గొన్నారు.

నిమ్మనపల్లి ఎంపీడీవోగా షాలెట్

నిమ్మనపల్లె : నిమ్మనపల్లి ఎంపీడీఓగా కె.షాలెట్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న బి.మైథిలి ఎన్నికల బదిలీలో భాగంగా చిత్తూరు జిల్లా శాంతిపురం మండలానికి బదిలీ కాగా, తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలంలో పనిచేస్తున్న కె.షాలేట్ బదిలీపై నిమ్మనపల్లెకు వచ్చారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. మండల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు.

పెద్దమండ్యంలో పోలీసుల కవాతు

పెద్దమండ్యం : పెద్దమండ్యంలో స్థానిక పోలీసులు, కేంద్ర పోలీసు బలగాలతో కలిసి గురువారం కవాతు నిర్వహించారు. పోలీస్ స్టేషన్ కూడలి నుంచి పురవీధుల గుండా బస్టాండు కూడలి, ఉన్నత పాఠశాల వరకు కవాతు చేశారు. రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, ఓటర్లు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకొనేందుకు భద్రత, భరోసా కల్పిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ నాగేంద్ర, ఎస్ఐ హరిహరప్రసాద్, ఏఎస్ఐ మధుసూధనాచారి, సిబ్బంది పాల్గొన్నారు.

నెరవేరిన బలిజల ఆకాంక్ష

తంబళ్లపల్లె ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి

మదనపల్లె : మదనపల్లె నియోజకవర్గంలోని బలిజల చిరకాల ఆకాంక్షలు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో నెరవేరాయని తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి అన్నారు. మదనపల్లె బైపాస్‌రోడ్డు, కొండామారిపల్లె పంచాయతీ పరిధిలో మదనపల్లె బలిజ సేవా సమితికి ప్రభుత్వం కేటాయించిన 1.83 ఎకరాల స్థలంలో నూతన కళ్యాణ మండపం నిర్మాణానికి గురువారం ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దిరెడ్డి కుటుంబానికి బలిజలు ఎంతో కాలంగా అండగా నిలిచారన్నారు. కళ్యాణ మండపంలో బలిజలతో పాటు ఇతర కులాల వారికి అవకాశం కల్పించాలన్నారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి మాట్లాడుతూ బలిజల చిరకాల కోరికలైన శ్రీకృష్ణ దేవరాయల విగ్రహాల ఏర్పాటు,కళ్యాణ మండపం నిర్మాణానికి స్థలం కేటాయింపునకు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి సహాయ సహకారాలు అందించారన్నారు. వైఎస్సార్‌సీ ప్రభుత్వంలోనే అన్ని కులాలు అభివృద్ధి చెందాయన్నారు. మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ మదనపల్లె పట్టణ పరిసరాల్లో దాదాపు రూ.10 కోట్ల విలువైన భూమిని బలిజలకు కేటాయించడంలో మంత్రి, ఎంపీ కృషి ఎంతో ఉందన్నారు. మాజీ టీటీడీ బోర్డు సభ్యులు పోకల అశోక్‌కుమార్ మాట్లాడుతూ పారిశ్రామిక, వ్యాపార రంగాల్లో స్థిరపడిన బలిజల సహకారంతో నూతన కళ్యాణ మండపం ప్రారంభించి ఇతర కులాలకు సైతం అందుబాటులో ఉండేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జింకా వెంకటాచలపతి, బలిజ సేవా సమితి అధ్యక్షులు బిపిఎల్.విజయకుమార్, కార్యదర్శి విజయలక్ష్మి భాస్కర్, రాజభవన్ రాజా, ఆనంద పార్థసారథి, మిద్దిటి కిషోర్, మహేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతా

తంబళ్లపల్లె : రానున్న ఎన్నికల్లో మరోమారు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీని ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే రాష్ట్రంలోనే నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలుపుతామని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి అన్నారు. నియోజకవర్గ కేంద్రంలో సుమారు రూ.4.65 కోట్లతో నిర్మించిన 30 పడకల వైద్యశాల భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బహిరంగ సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి తంబళ్లపల్లె అంటేనే ఓ గుర్తింపు రావడానికి మహిళలు, ప్రజల ఆదరణనే ముఖ్యమన్నారు. గ్రామీణ ప్రజలకు అన్ని రకాల మెరుగైన వైద్యసేవలు అందుతాయన్నారు. నియోజకవర్గంలోని 13967 మంది మహిళా సంఘ సభ్యులకు 4వ విడత వైఎస్సార్ చేయూత పథకం ద్వారా రూ.26.19 కోట్ల చెక్కులను పంపిణీ చేశారు. చంద్రబాబు, లోకేష్‌లు రూ.కోట్లలో జరుగుతున్న పనులపై కోర్టులకు వెళ్లి నిలిపివేసి చరిత్రలో నిలిచిపోయారన్నారు. రాబోయే ఎన్నికల్లో మరోసారి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అన్ని పార్టీలు వారు ఏకమై కుట్రలు, కుతంత్రాలకు పాల్పడుతున్నాయని, వారికి ఓటు హక్కుతో బుద్ధి చెప్పాలన్నారు. అనంతరం మల్లయ్యకొండ మల్లికార్జున స్వామి చరిత్రను చాటింపు చేసే మల్లయ్యదారులకు శ్రీభ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి చారిటబుల్ ట్రస్టు ద్వారా ఒకొక్కరికి రూ.2వేల చొప్పున గౌరవ వేతనం చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ డెవిడ్ సుకుమార్, మెడికల్ ఆఫీసర్ వెంకట్రామయ్య, కాంట్రాక్టర్ నాగేంద్ర, నారాయణరెడ్డి, రామూర్తి, నీలూఫర్, సురేంద్రనాథ్, భార్గవరెడ్డి, చినరెడ్డి, అధికారులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



వైద్యశాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి

తంబళ్లపల్లెలో రూ.500 కోట్లతో విద్యుత్ సంస్కరణలు

బి.కొత్తకోట : తంబళ్లపల్లె నియోజకవర్గంలో రూ.500 కోట్లతో విద్యుత్తు సంస్కరణలు చేపట్టామని, పనులు కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి అన్నారు. బి.కొత్తకోట మండలం గట్టు గ్రామం దిన్నిమీదపల్లె, బి.కొత్తకోట ఇందిరమ్మకాలనీలో రెండు 33/11 విద్యుత్ కేంద్రాల నిర్మాణ పనులకు భూమి పూజ చేసి ఆయన ప్రారంభించారు. ఇందిరమ్మకాలనీలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయానికి, ప్రజలకు సరఫరా చేసే విద్యుత్‌కు అంతరాయం కలగకుండా వేర్వేరు విద్యుత్ సరఫరా లైన్లను ఏర్పాటు చేస్తోందని చెప్పారు. నియోజకవర్గంలో 844.06 కిలోమీటర్ల 11 కేవీ లైన్లు, 6.3 కేవీలైన్ల స్థానంలో కొత్తగా 161.38 కిలోమీటర్ల 11కేవవీ లైన్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వచ్చాక 2019 నుంచి 2024 వరకు 366 పనుల కింద 500 కిలోమీటర్ల తారురోడ్లు మంజూరైనట్లు చెప్పారు. బి.కొత్తకోటలో పేదలకు 1,227 పక్కా గృహాలు మంజూరవగా, అర్హత కలిగిన మరో 1,200 మందికి ఇటీవల ఇంటిస్థలాలను పంపిణీ చేశామని ఎమ్మెల్యే చెప్పారు. సంక్షేమ, అభివృద్ధి ఫలాలు పొందిన ప్రజలు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం అయ్యేందుకు ఆశీస్సులు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

సబ్ స్టేషన్ పనులకు భూమి పూజ

పెద్దతిప్పసముద్రం : రైతుల సంక్షేమమే వైఎస్సార్ సీపీ లక్ష్యమని తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి అన్నారు. మండలంలోని టి.సదుం పంచాయతీ చెన్నరాయునిపల్లి, పులికల్లు పంచాయతీ బొంతలవారిపల్లి వద్ద నిర్మితమయ్యే సబ్ స్టేషన్ పనులకు ఎమ్మెల్యే గురువారం భూమి పూజ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మండలానికి నూతనంగా రెండు 33/11 కేవీ విద్యుత్తుసబ్ స్టేషన్లు మంజూరయ్యాయని, ఒక్కో సబ్ స్టేషన్‌కు రూ.3.02కోట్ల నిధులను ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహమూద్, శివన్న, గణపతిరెడ్డి, డ్రిప్ రమణ, సుబ్బరాం, రియాసత్ అలీఖాన్, కేవీ రమణ, కుమార్‌రెడ్డి, పట్టిరిక శంకర్, శారద, పీఎస్ మధు, ఆర్‌పీ క్రిష్టారెడ్డి, బొమ్మె వెంకట్, ఖాదర్‌వలి, వేణుగోపాల్ రెడ్డి, నవీన్, పూల గిరీష్ తదితరులు పాల్గొన్నారు.

ములకలచెరువు : మండలంలోని సోంపల్లి పంచాయతీ బిల్లూరివాండ్లపల్లిలో రైతు భరోసా కేంద్రాన్ని తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. బిసయ్యగారిపల్లి సమీపంలో నూతనంగా మంజూరైన 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ పనులకు ఎమ్మెల్యే భూమి పూజ నిర్వహించారు. ఆయన వెంట ఎంపీపీ సాయిలీలా, జెడ్పీటీసీ మోహన్‌రెడ్డి, సర్పంచ్‌లు విష్ణువర్ధన్‌రెడ్డి, క్రిష్ణప్ప, ఎంపీటీసీలు సుధాకర్, క్రిష్ణప్పలతో పాటు నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

విజయమే లక్ష్యంగా ముందుకెళ్దాం

మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి పంచలోహ విగ్రహాన్ని అందిస్తున్న మొర్రంరెడ్డి రాంకుమార్ రెడ్డి

వాల్మీకిపురం : రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, అంతా విజయమే లక్ష్యంగా ముందుకెళ్లాలని అటవీ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. పుంగనూరు మండలం హనుమంతరాయునిదిన్నె గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయంలో మంత్రి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించి, ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. వాల్మీకీపురానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు మొర్రంరెడ్డి రాంకుమార్ రెడ్డి కలిసి వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి పంచలోహ విగ్రహాన్ని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డినకి అందజేశారు. మొర్రంరెడ్డి రాంకుమార్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి సీఎంగా జగన్మోహన్ రెడ్డిని, మంత్రిగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప, మున్సిపల్ చైర్మెన్ కొండవీటి నాగభూషణం, నాయకులు కనకదుర్గ, రాయల్ జగదీష్, రెడ్డి సుబ్రహ్మణ్యం, చంద్రారెడ్డి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలకు ముందస్తు అనుమతి తీసుకోవాలి

కురబలకోట : ఇళ్ల నిర్మాణాలు చేపట్టేవారు విధిగా లేఅవుట్ నిబంధనలు అనుసరించాలని అంగళ్ల సర్పంచ్ పోరెడ్డి విశ్వారెడ్డి, గ్రామ కార్యదర్శి శేషగిరికుమార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ తంబళ్లపల్లె నియోజకవర్గంలోని పీఎంకె ఉడా పరిధిలోకి చేరిందన్నారు. ఆపైన నిర్మాణాలు చేపడితే విధిగా పీఎంకె ఉడా అనుమతి తప్పనిసరియన్నారు. నిబంధనలు అతిక్రమించి ఇళ్ల నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవన్నారు.

వైఎస్సార్‌సీపీ జిల్లా సంయుక్త కార్యదర్శిగా రాజ్యలక్ష్మీ



పీలేరు : వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం అన్నమయ్య జిల్లా సంయుక్త కార్యదర్శిగా పీలేరుకు చెందిన జె.రాజ్యలక్ష్మీని నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులందాయి. పార్టీ అభివృద్ధికి చేసిన సేవలు గుర్తించి రాజ్యలక్ష్మికి జిల్లా స్థాయి పదవికి ఎంపిక చేశారని నాయకులు తెలిపారు.

వేలంపాటలో రూ.42.42లక్షల ఆదాయం



కలకడ పంచాయతీ కార్యాలయంలో వేలంపాట నిర్వహిస్తున్న సర్పంచ్, అధికారులు

కలకడ : వేలంపాట ద్వారా కలకడ పంచాయతీకి రూ.42.42 లక్షల ఆదాయం లభించిందని డీఎల్‌పీవో నాగరాజ తెలిపారు. కలకడలోని పలు వ్యాపార సముదాయాలకు సర్పంచ్ ప్యారీజాన్ అధ్యక్షతన స్థానిక సచివాలయంలో గురువారం వేలంపాటలు నిర్వహించారు. డీఎల్‌పీవో మాట్లాడుతూ ఏడాది పాటు అద్దె వసూలుకు వేలంపాట నిర్వహించామని తెలిపారు. టమాటా మార్కెట్‌ను ఎ.షఫీవుల్లా రూ.23.25 లక్షలకు, వారపు సంతను శ్రీహరి నాయుడు రూ.13.23 లక్షలకు, బస్టాండ్ గేట్‌ను ఖాదర్‌వల్లి రూ.1.60 లక్షలకు, జంతువధశాలను అబ్దుల్ మునాఫ్ రూ.2,100కు, పంచాయతీ వ్యాపార సముదాయంలోని ఒకటో నెంబర్ గదినిఎస్.సయ్యద్‌వల్లి రూ.1,75,200కు రెండో గదిని బాబులు సాహెబ్ రూ.1,32,000కు, మూడో గదిని ఎస్.మాసుంసాహెబ్ రూ.1,24,800కు వేలంపాడి దక్కించుకున్నట్లు తెలిపారు. నింబంధనలు అతిక్రమించిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్‌డీ లతీఫ్‌ఖాన్, సర్పంచ్ ప్యారీజాన్, షావత్ అలీఖాన్, పంచాయతీ కార్యదర్శి దేవేంద్ర, సచివాలయ సిబ్బంది, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

గ్రామీణ బ్యాంకులో 4 శాతం వడ్డీకే రుణాలు

కలకడ : సప్తగిరి గ్రామీణ బ్యాంకులో వ్యవసాయ, బంగారు రుణాలపై ప్రభుత్వ నిబంధనల మేరకు నాలుగు శాతం వడ్డీకి రుణాలు మంజూరు చేస్తున్నట్లు కలకడ సప్తగిరి గ్రామీణ బ్యాంకు మేనేజర్ కె.వెంకట శివరామిరెడ్డి పేర్కొన్నారు. గురువారం ఖాతాదారులకు పత్రికలు గురువారం పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు అనువుగా డిజిటల్ బ్యాంకింగ్ సేవలు అందిస్తోందని ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సామాజిక భద్రత కొరకు అటల్ పింఛన్ యోజన పథకం కలదన్నారు.

సంక్షేమ సారథి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి



ప్రచారం చేస్తున్న పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి

కేవీపల్లె : సంక్షేమ పథకాల సారథి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని పీలేరు, కేవీపల్లె మండలాల వైఎస్సార్ సీపీ ఎన్నికల ఇన్‌చార్జి పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. మండలంలోని జల్లేళ్లమంద పంచాయతీ పెండ్లిపెంట, పేయలవారిపల్లె, కురవపల్లె, పాళెంగడ్డ, నగరి తదితర గ్రామాల్లో గురువారం ఆయన విస్తృతంగా పర్యటించి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా సీఎం జగనన్న సంక్షేమ పథకాలు అమలు చేశారని తెలిపారు. రాష్ట్రంలో ఎన్ని క్లిష్ట పరిస్థితులు ఎదురైనా ఇచ్చిన హామీలన్నీ వంద శాతం అమలు చేశారని తెలిపారు. ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ పథకాలు యథావిధిగా కొనసాగాలంటే మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాజంపేట ఎంపీగా పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని, పీలేరు ఎమ్మెల్యేగా చింతల రామచంద్రారెడ్డిని మరోసారి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రతి ఒక్కరూ తమ ఓటును ఫ్యాన్ గుర్తుపై ముద్రించాలని పిలుపునిచ్చారు. పెండ్లిపెంట గ్రామానికి తాగునీరు అందించడానికి స్కీం బోరుకు పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వెంకటరమణారెడ్డి, నాయకులు టి సాహిత్‌రెడ్డి, గజ్జెల శీన్‌రెడ్డి, రెడ్డెప్పరెడ్డి, నాగసిద్ధారెడ్డి, గణపతిరెడ్డి, సిరి నాయుడు, సతీష్‌రెడ్డి, రమణ, నాగార్జున పాల్గొన్నారు.

విద్యార్థి జీవితం విలువైనది

మదనపల్లె: ప్రతి వ్యక్తి జీవితంలోనూ విద్యార్థి దశ చాలా కీలకమైందని, విద్యార్థులంతా తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుపెట్టుకొని క్రమశిక్షణతో చదివి మంచిపేరు తేవాలని టూటౌన్ సీఐ యువరాజు పేర్కొన్నారు. పట్టణంలోని రామారావు కాలనీకి చెందిన పదో తరగతి విద్యార్థులు మెట్రో కాంప్లెక్స్ వద్ద కొట్టిన సంఘటనపై సీఐ యువరాజు జడ్పీ హైస్కూల్లో గురువారం విచారణ చేశారు. అనంతరం జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో సీఐ మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి పొరపాట్లకు తావు లేకుండా అమూల్యమైన విద్యార్థి జీవితాన్ని ఆస్వాదించాలన్నారు. గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పాఠశాల ప్రాంగణంలో సీసీ కెమెరాలు ఏర్పాటుచేయాలని హెచ్‌ఎం.సుబ్బారెడ్డికి సూచించారు.

భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు



నాగులయ్యగారిపల్లెలో స్థానికులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ లోకేష్‌రెడ్డి

నిమ్మనపల్లె : అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడి యువత భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఎస్సై లోకేష్ రెడ్డి సూచించారు. మండలంలోని నిమ్మనపల్లె పంచాయతీ నాగులయ్యగారిపల్లె, ముస్టూరు పంచాయతీ పారేసువారిపల్లెలో సిబ్బందితో కలిసి గురువారం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ నాగులయ్యగారిపల్లె, పారేసువారిపల్లెకు చెందిన వ్యక్తులు గ్రామ సమీపంలో నాటు సారాతయారు చేస్తున్నట్లు సమాచారం అందడంతో, స్పెషల్ ఫోర్స్‌తో కలిసి కార్డెన్ సెర్చ్ నిర్వహించామని పేర్కొన్నారు. సారా తయారీ స్థావరాలను కనుక్కొని బట్టీలను ధ్వంసం చేశామన్నారు. అనంతరం స్థానికులతో సమావేశం ఏర్పాటుచేసి అసాంఘిక కార్యకలాపాలు, అడవులకు నిప్పుపెట్టడం, చట్టాలు తదితర అంశాలపై అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శివరామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

పోలింగ్ బూత్ కమిటీలు కీలకం



మేము సిద్ధం.. మా పోలింగ్ బూతు సిద్ధం అంటున్న నాయకులు

నిమ్మనపల్లె : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ పోలింగ్ బూత్ కమిటీలు కీలకంగా పనిచేయాల్సిన అవసరం ఉందని జిల్లా సచివాలయాల కో ఆర్డినేటర్ నరసింహారెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద మేము సిద్ధం... మా పోలింగ్ బూత్ సిద్ధం. కార్యక్రమంలో భాగంగా గురువారం పోలింగ్ బూత్ కమిటీల సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ నియమించిన అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన ప్రతి ఓటరు వైసీపీ పార్టీకి ఓటు వేసేలా ఇంటింటికీ తిరిగి ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నరసింహులు, మండల పార్టీ కన్వీనర్ కే.సదాశివరెడ్డి సీనియర్ నాయకులు ఆర్‌ఐ.రమణారెడ్డి, జయప్రకాశ్ రెడ్డి, రామమోహన్ రెడ్డి, సర్పంచులు మహాదేవ రెడ్డి, సుబ్రహ్మణ్యం, చెంద్రాయుడు, నాయకులు శోభ, దయాకర్ రెడ్డి, శ్రీనివాసులు, రెడ్డి భాస్కర, మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు విద్యా సామగ్రి వితరణ



విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేస్తున్న ప్రధానోపాధ్యాయులు చెంగల్‌రాయుడు

కలకడ : మండలంలోని కోన జడ్పీ పాఠశాల విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు చంగల్‌రాయుడు పరీక్ష సామగ్రి అందజేశారు. ఆయన మాట్లాడుతూ వంద శాతం ఉత్తీర్ణత సాధించడానికి విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని, పరీక్షల సమయంలో మంచి ఆహారం అందించాలని కోరారు. ఇతర పనులు దూరం చేసి శ్రద్ధగా చదివేలా ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివారెడ్డి, రమేష్‌రెడ్డి, రెడ్డెప్ప, నౌషాద్‌బేగం, సైరాబాను, ఝాన్సీరాణి పాల్గొన్నారు.